

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం,12 జులై 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు

# పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్‌లో బ్రోకర్లు - డాక్యుమెంట్ రైటర్ల దందా










- సిండికేట్‌గా మారిన డాక్యుమెంట్ రైటర్లు - బ్రోకర్లు
- ఏ పని కావాలన్నా వారిని కలవాల్సిందే... లంచాలు ఇవ్వాల్సిందే
- అధికారిణి, గుమస్తాలకు వాటాలు - ఆ ఇద్దరు వసూల్ రాణిల పేర్లు చెబితే జనం హడల్
- ప్రతి రిజిస్ట్రేషన్‌కు నోట్లు చెల్లించుకోవాల్సిందే.. అంతా బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే
- రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వినతి

పెద్దాపురం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరగదు. ఏచిన్న పన్కైనా బ్రోకర్లు – సిండికేటు డాక్యుమెంట్ రైటర్లను కలవాల్సిందే .భారీగా లంచాలు సమర్పించిన తరువాత వారు చెప్తేనే అటెండర్, అధికారిణీలు రిజిస్ట్రేషన్ పనిచేస్తారు. ఎక్కడ్కైనా న్యాయ, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి కానీ పెద్దాపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాత్రం రహస్యంగా (నల్ల నోటు) చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి... కూటమి ప్రభుత్వం సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయాలని ఆశపడుతుంటే, పందికొక్కులా అవినీతికి పాల్పడే కొందరు అధికారిణీల కారణంగా చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారు. ప్రజలు ఆర్థికంగా నష్టపోతూ... సమయం, నగదు కోల్పోయి సిండికేటు డాక్యుమెంట్ రైటర్ల నాయకుడి చేతుల్లో పడి నలిగిపోతూ భారీగా లంచాలుగా పైసలు చెల్లించుకుని రిజిస్ట్రేషన్లు చేయించుకో వాల్సిన దుస్థితి నెలకొంది. ఇదీ పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ జరుగుతున్న తంతు. పనికో రేటు ఫిక్స్ చేసి, కార్యాలయానికి వచ్చే ప్రజల నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్-బ్రోకర్లు-డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ హవాపై ఉభయ గోదావరి జిల్లాల సూర్యబ్యూరో అందించినక్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## ప్రపంచ జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన

- ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్** : ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభాదినోత్సవాన్ని జరుపు కుంటారని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ప్రచార బ్యానర్ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల సవాళ్లు మరియు అవకాశాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి, వనరులకు సమాన ప్రాప్యత, పునరుత్పత్తి హక్కులు మరియు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జనాభా దినోత్సవం, పెరుగుతున్న ప్రపంచ జనాభా వల్ల కలిగే క్లిష్టమైన సమస్యలపై దృష్టిని ఈ దినోత్సవం ఆకర్షిస్తుందన్నారు.

- తరువాయి 2లో..

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్‌న్యూస్ : ఏడాది కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన అందించడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కొండబాబు శుక్రవారం స్థానిక 13,23 డివిజన్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమం పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు కరపత్రాలను అందజేసి ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ పెంపు, తల్లికి వందనం, డబ్బులు పడ్డాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన ప్రతి హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి పార్టీ ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని, మెగా



డీఎస్సీ, అన్నాక్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపు తున్నామని, ఉచిత ఇసుక అందజేశామని , ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారని, అదే విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా త్వరలోనే కల్పిస్తామన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ రుణాలు

- తరువాయి 2లో..

### పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్‌లో

# బ్రోకర్లు - డాక్యుమెంట్ రైటర్ల దందా

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఆ కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరగదు. ఏచిన్న పన్కైనా బ్రోకర్లు - డాక్యుమెంట్ రైటర్లును కలవాల్సిందే.. వారు చెప్తేనే అటెండర్ నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు పని చేస్తారు. ఇదీ పెద్దాపురం నియోజకవర్గంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ జరుగుతున్న తంతు. ఒకటిగా సిండికేటైయిన డాక్యుమెంట్ రైటర్లు కాసుల కోసం బరితెగించారు. అక్రమ దందాకి నాయకుడిగా ఓ సీనియర్ రైటర్‌ను ఎంచుకొని దందాలకి ఒడిగడుతున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ... ముక్కు పిండి మరీ పైసా వసూల్ సాగిస్తున్నారు. సబ్ రిజిస్టర్, గుమస్తాలు అంతా సిండికేట్‌గా మారి కలసి దందా సాగిస్తున్నారు. ప్రతీ రిజిస్ట్రేషన్‌కి ఓ రేటు నిర్ణయించి అక్రమ వసూళ్ళు చేయడం రోజూ జరుగుతున్న తంతు ఇది..దందా బాగుండటంతో డాక్యుమెంట్ రైటర్లుఒక్కటిగామరింత చెలరేగిపోతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. భూమి, మార్టిగేజ్, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయానికి వెళ్ళినవారికి బ్రోకర్లను ఆశ్రయించాలని మహిళా గుమస్తా సూచిస్తున్నారు. ఇటీవల నవదంపతులు ఆన్‌లైన్‌లో మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకొని కార్యాలయానికి వస్తే, అక్కడే ఉన్న ఓ నల్లటి రమణ అనే సబ్ రిజిస్టర్ షాడో డాక్యుమెంట్ రైటర్‌ను కలవాలని సూచించాడు. ఎదురుగా ఉన్న డాక్యుమెంట్ రైటర్ వద్దకు వెళ్ళి కలువగా రూ.5,000 ఇవ్వాలని డిమాండ్ చేసాడని ఆ నవదంపతులు చెబుతున్నారు. ఎందుకు అంత ఇవ్వాలని వారు ప్రశ్నించగా కార్యాలయఖర్చులనిమిత్తం అధికారిణీలు తీసుకొమ్మన్నారని, ఇక్కడ ఇదే పద్ధతి ఉంటుందని చెప్పడంతో వారు డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకొని వెళ్ళాల్సి వచ్చింది.

**డాక్యుమెంట్ రైటర్లు - బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తారు..**

ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ నుంచి ప్రతీ పనికి బ్రోకర్లు సూచించినవారికే సబ్ రిజిస్ట్రార్ ప్రాధాన్యత ఇస్తున్నారని చెబుతున్నారు. నేరుగా వచ్చినవారిని గంటల తరబడి బయట కూర్చోబెట్టడంతో చివరకు వారు సైతం సిండికేట్ డాక్యుమెంట్ రైటర్లను ఆశ్రయించాల్సి వస్తున్నది. ఇక్కడ అతిపెద్ద మాఫియాగా సిండికేట్ డాక్యుమెంట్ రైటర్లు చెలరేగి లక్షలాది రూపాయల డబ్బులు దండుకుంటున్నారు. అటెండరు సైతం కార్యాలయ ముద్ర వేస్తే రూ.500 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు.

డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో సంబంధిత డాక్యుమెంట్ రైటర్ పేరు, ఎన్ని డాక్యుమెంట్లు నమోదయ్యాయో రాసుకుంటున్నారు. కార్యాలయ వేళలు ముగిసిన తరువాత అధికారిణీలు, గుమస్తాలు వాటాలు తీసుకుని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దళారి బయట వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ దందాకు అడ్డుకట్ట వేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ప్రజలే భూమి, మార్టిగేజ్, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం నేరుగా కార్యాలయానికి వచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పార్టీని బలోపేతం చేయడం ప్రతి పంచాయతీలో

# టిడిపి జెండా ఎగర వేయడమే లక్ష్యంగా నియామకం

**-మండల పరిశీలకులు నారాయణస్వామి**



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా గ్రామ మండల స్థాయి నాయకులను నియమించడం జరుగుతుందని మండల పరిశీలకులు నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం మండలం కేంద్రమైన రాజవొమ్మంగిలో పార్టీ కార్యాలయం వద్ద గ్రామ, బూత్ కమిటీల నియామకంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశానికి నూతనంగానియమితులు అయిన రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే శిరీష భాస్కర్ ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షులు పెద్దిరాజు అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు కో-ఇంచార్జి లు, కార్యకర్తలు తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మండల పరిశీలకులు నారాయణ స్వామి మాట్లాడుతూ గ్రామ మండల పరిధిలోని టిడిపి పార్టీని బలోవతం చేయడానికి జాతీయ పార్టీ నాయకులు సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో 11 మండలాలకు చెంది అబ్జర్వర్గగా కోళ్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ని, రాజవొమ్మంగి అబ్జర్వర్గ నారాయణ స్వామి, అడ్డతీగల కు రమేష్ ను నియమించడం జరిగింది అన్నారు. గత పాలకులు వలన నాయకులు కార్యకర్తలు అనేకి ఇబ్బందులు పడి జైలు పాలై ఆర్థికంగా నష్టపోయిన వారిని ముందు వరుసలో ఉంచి వారికి సముచిత స్థానం కల్పించాలని రాబోవు రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కావాలని గ్రామ, మండల స్థాయిలో నాయకులను ఎంపిక చేసుకోవడానికి ఈరోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అలానే రమేష్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దంతులూరి శివరామచంద్రరాజు, లోతా లక్ష్మణరావు, గొల్లపూడి పెద్దిరాజు, గణజాల తాతారావు, రెడ్డి రమణ, మండలానికి చెందిన టిడిపి శ్రేణులు, బూత్ క్లస్టర్ ఇన్చార్జ్‌లు, పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా సెంటెన్స్ పాఠశాల

**- దేవస్థానం భూములు ఈ పాఠశాలకు ఎలా సంక్రమించాయి?**

**- ముద్దా పిచ్చయ్య దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు**



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న సెంటెన్స్ పాఠశాల విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఫీజులు పేరుతో దోపిడీ చేస్తున్నారు అని దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య అన్నారు. ఈ పాఠశాలకు విద్య హక్కు చట్టంతో పనిలేదు అనుకుంటా,రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వమే ఫీజులు నియంత్రణ చేసి, ప్రభుత్వ విధించిన ఫీజులనే వసూలు చేయాలని నిబంధనలు ఇస్తే, ప్రస్తుతం ఈ సెంటెన్స్ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపటికి పాల్పడుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఈ పాఠశాల పట్టణ ప్రాంతాల్లో మాదిరిగా ఫీజులు వసూలు చేయడం సరికాదు అన్నారు. అధిక ఫీజులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా తమ పాఠశాలలోనే బుక్స్, పాఠశాల యూనిఫామ్ ఇతరత్రా మొత్తం మా దగ్గర కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం సెక్షన్ 12 (1) సి ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాల 25% నిరుపేద విద్యార్థులకు కేటాయించాలని చెబుతుంటే, గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల మాత్రం విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి నిరుపేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించడం లేదన్నారు. ఈ పాఠశాల దేవస్తానం భూముల్లోకి ఎలా వచ్చిందో దేవస్థానం అధికారులు ఒకసారి విచారణ చేయాలని కోరుతున్నాము అన్నారు. అధికారులు స్పందించి మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్న ఈ సెంటెన్స్ పాఠశాల యొక్క ఫీజుల దోపిడీని అరికట్టి, అసలు ఈ పాఠశాల నిర్మాణానికి దేవస్థానం భూములు ఏ విధంగా ఇచ్చారో సమగ్ర విచారణ జరిపి దేవస్థానం భూములను స్వాధీనం చేసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# ప్రపంచ జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన

మొదటిపేజి తరువాయి

భారతదేశం వంటి దేశాలు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా మారుతున్నందున, ఆరోగ్యం, విద్య అందరికీ సమాన అవకాశాలను కలిగించే సమ్మెలిత విధానాలపై దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్రంగా చర్చించాలని సూచించారు. 2025 సంవత్సరానికి న్యాయమైన ఆశాజనకమైన ప్రపంచంలో యువత కోరుకునే కుటుం బాలను సృష్టించడానికి వారిని శక్తివంతం చేయడం, ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అనే ఇతివృత్తంతో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర తెలిపారు. ఈ సంవత్సరం యువతకు కుటుంబ నియంత్రణ గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి దృష్టి కేంద్రీకరించాలన్నారు అవసరమైనసాధనాలు,సమాచారం వనరులను అందించడంపై స్థిరమైన సమ్మిళిత భవిష్యత్తును నిర్మించడంలో కీలకమైన పునరుత్పత్తి ఎంపికలలో స్వేచ్ఛ, భద్రత గౌరవాన్ని నిర్ధారించడానికి ప్రపంచ వ్యాప్త ప్రయత్నాలను ఈ థీమ్ నొక్కి చెబు తుంద న్నారు. జనాభా దినోత్స వం జనాభా ధోరణులు పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ప్రజలకు అవగాహన పెంపొందించాలన్నారు. వాతావరణం, ఆహారసరఫరా,నీటి వనరులు, గృహనిర్మాణం మరియు మౌలిక సదుపాయాలపై అధిక జనాభా ప్రభావాన్ని హైలైట్ చేయాలన్నారు. కుటుంబ నియంత్రణ మరియు పునరుత్పత్తి ఆరోగ్యసేవలను పొందడాన్ని ప్రోత్సహించడం. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ ద్వారా లింగ సమానత్వానికి మద్దతు ఇవ్వడం వంటి చర్చలు నిర్వహించామన్నారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, పట్టణ ప్రణాళికను మెరుగుపరచడం, బాధ్యతాయుతమైన జనాభావిధానాలు సామాజికసంక్షేమ సంస్కరణలను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వాలను ఈ దినోత్సవం ప్రేరేపించి గుర్తు చేస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు జీవన నాణ్యతను నిర్ధారిస్తూ వృద్ధిని బాధ్యతాయుతంగా ఎలా నిర్వహిం చాలనే దాని గురించి ప్రపంచవ్యాప్త సంభాషణతో కూడిన ప్రసంగాలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువతను శక్తివంతం చేయడం వనరులు జనాభాను బేరీజు వేస్తూ జనాభా సమతుల్య తను పాటించే సమిష్టి భాగస్వామ్యాన్ని ఈ దినోత్సవం గుర్తు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్వో భరత్ లక్ష్మి, డిఐఓ సత్యనారాయణ,ఐసిడిఎస్ పిడిశాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఒమ్మి బాలాజీ, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, గాదే శివరామకృష్ణ, చింతలపూడి రవి, రాళ్లపూడి ప్రకాష్, జహారుల్లా ఖాన్,మేడిశెట్టి బుజ్జి, బలసాడి రంగారావు, గండిబోగుల వీర వెంకట గంగాధర్‌రావు, కనితి నాగలక్ష్మి, ఎలమంచిలి శ్రీనివాస్ యాదవ్, నురుకుర్తి సాయి, నిద్రబింగి సత్తిబాబు, అయినవిల్లి పద్మ, పరిమి వీరభద్రరావు, గుదే రాంబాబు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నగర పంచాయతీ మాస్టర్ ప్లాన్ సమావేశం

**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధిలో భాగంగా రహదారులు నిర్మాణంపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు ఏలేశ్వరం నగర పంచాయతీలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ప్రణాళిక అధికారి సత్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 26 ఆర్థిక సంవత్సరం నుంచి 20 46 సంవత్సరం వరకు బేసుడు డ్రాఫ్ట్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని తిరుమలి, లింగంపర్తి, సిరాయవరం ఏలేశ్వరం మున్సిపాలిటీలో వీలైనంత చేసేందుకు ప్రాణాలకు సిద్ధం చేశామన్నారు. దీనికిగాను రోడ్ల నిర్మాణం ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అభ్యంతరాలు ఏమైనా ఉంటే సంబంధిత రైతులు తమకు తెలియపరచాలన్నారు. రానున్న పది సంవత్సరాలలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని అని వెల్లడించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.

# కాకినాడలో జిందాల్ (ఇండియా) లిమిటెడ్ 'మిలాప్' రిటైలర్ మీట్



కాకినాడ,మేజర్‌న్యూస్ : ప్రతిష్టాత్మక బి.సి. జిందాల్ గ్రూప్‌లో భాగం మరియు భారతదేశంలోని ప్రముఖ డౌన్‌స్ట్రీమ్ స్టీల్ ఉత్పత్తుల తయారీదారులలో ఒకటైన జిందాల్ (ఇండియా) లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో తన మొట్టమొదటి "మిలాప్" రిటైలర్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ అధికారులు ఒకచోట చేరారు మరియు ఈ ప్రాంతంలోని ప్రముఖ రిటైలర్‌లతో కనెక్ట్ అవ్వడానికి మరియు వారితో సన్నిహితంగా ఉండటానికి ఒక వేదికగా పనిచేశారు. నవీన స్టీల్స్‌తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో 60 మందికి పైగా రిటైలర్లు పాల్గొన్నారు.ప్రాంతీయ విస్తరణ మరియు మార్కెట్ విస్తరణపై నిరంతరం దృష్టి సారించడంలో భాగంగా, జిందాల్ (ఇండియా) లిమిటెడ్ భారతదేశంలోని ప్రాంతాలలో తన ఉనికిని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తోంది. కాకినాడ రిటైలర్ మీట్‌లో, జిందాల్ (ఇండియా) తన అధునాతన పూతతో కూడిన స్టీల్ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించింది, ప్రతి ఒక్కటి పనితీరు మరియు మన్నికపై ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమ-నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి అభివృద్ధి చేయబడింది.జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నుండి వచ్చిన వినూత్నమైన ఆఫర్ జిందాల్ సబ్రంగ్. ఇది ఉక్కు యొక్క దృశ్య ఆకర్షణను పెంచుతుంది, ఇది బహిరంగ ప్రదేశాలలో అసాధారణమైన తుప్పు నిరోధకతను అందించడానికి రూపొందించబడిన రంగు-పూత ఎంపికల యొక్క శక్తివంతమైన శ్రేణితో రూపొందించబడింది. రిటైలర్ భాగస్వాములు జిందాల్ న్యూకలర్‌ంను కూడా పరిచయం చేశారు, ఇది కంపెనీ యొక్క ప్రీమియం శ్రేణి పూతతో కూడిన ఉక్కు ఉత్పత్తులు, ఇది అత్యాధునిక సాంకేతికతను సౌందర్య బహుముఖ ప్రజ్ఞ మరియు దీర్ఘకాలిక పనితీరుతో మిళితం చేస్తుంది. ఈ ఆఫర్ తుప్పు మరియు రంగు మసకబారడానికి ఉన్నతమైన నిరోధకతను నిర్ధారించే ప్రత్యేక పూత ప్రక్రియను కలిగి ఉంది."ఉక్కు ఉత్పత్తుల తయారీలో భారతదేశంలోని ప్రముఖ జాతీయ ఆటగాళ్లలో ఒకరిగా, మేము గణనీయమైన మైలురాళ్లను సాధిస్తూనే మా పాన్-ఇండియా ఉనికిని బలోపేతం చేస్తూనే ఉన్నాము. తూర్పు మరియు దక్షిణ మార్కెట్లలో బలమైన పట్టుతో, మా నాయకత్వ స్థానం భారతదేశం అంతటా బహుళ ప్రాంతాలను విస్తరించి ఉంది. మా విలువైన రిటైలర్ భాగస్వాములతో నేరుగా కనెక్ట్ అవ్వడానికి మరియు మా తాజా ఉత్పత్తి సమర్పణలను ప్రదర్శించడానికి 'మిలాప్' మాకు ఒక కీలకమైన చొరవ. ఈ కార్యక్రమాల ద్వారా, మేము బలమైన ఆన్-గ్రౌండ్ సంబంధాలను నిర్మించడం మరియు కాకినాడ వంటి మార్కెట్లలో మా ఉనికిని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాము. జిందాల్ సబ్రాంగ్ మరియు న్యూకలర్‌ం వంటి ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ద్వారా, మేము ఉత్పత్తి ఎంపికలను మెరుగుపరచడమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి మా భాగస్వాములను శక్తివంతం చేస్తున్నాము" అని జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధి ఒకరు అన్నారు.ఈ చొరవలో భాగంగా, జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధులు ఈ ప్రాంతం కోసం కంపెనీ ప్రణాళికలను చర్చించారు, రిటైలర్ల నుండి ప్రత్యక్ష అభిప్రాయాన్ని సేకరించారు మరియు వారు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించారు. ఈ సమావేశం జిందాల్ (ఇండియా) లిమిటెడ్ రిటైలర్ భాగస్వాములతో నెట్‌వర్క్ చేయడానికి, ప్రాంతం అంతటా వృద్ధిని పెంచడానికి మరియు విశ్వసనీయ భాగస్వామిగా కంపెనీ స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.ఇటీవలే, ఒడిశాలోని దెంకనల్‌లో గ్రీన్-ఫీల్డ్ స్టీల్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి కంపెనీ తన పూర్తి అనుబంధ సంస్థ జిందాల్ ఇండియా స్టీల్ టెక్ లిమిటెడ్ ద్వారా లెటర్ ఆఫ్ అప్రూవల్‌ను పొందింది. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ యొక్క ఈ ప్రాజెక్టు యొక్క మొదటి దశలో రూ.3,600 కోట్ల పెట్టుబడిని మరియు 2030 నాటికి రాష్ట్రంలో మూడు దశల్లో మొత్తం రూ.15,000 కోట్ల పెట్టుబడిని పెడుతుంది.

# ఈనెల 13వ తేదీన కాకినాడ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు




**కాకినాడ, మేజర్ న్యూస్** : ఈనెల 13వ తేదీన కాకినాడ శ్రీనగర్ ఆదిత్య కళాశాల సమీపంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. కాకినాడలోని మెడికల్ షాపుల హోల్ సేల్ అండ్ రిటైల్ యజమానులు సుమారు 439 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రసవత్తరంగా మారిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జి రాంప్రసాద్ సాయిరాం సత్యనారాయణ తలపడుతుండగా, కార్యదర్శి పదవికి ఆర్ దుర్గాప్రసాద్ సురేష్ బరిలో ఉన్నారు, కోశాధికారిగా రవిరా హనుమ లోకనాథ్ పోటీ చేస్తున్నారు. పోటీలో నిలుచున్న అభ్యర్థులు గెలుపు పై ఎవరికి వారే ధీమాగా ఉండగా కార్యదర్శి పదవి మాత్రం ఆర్ దుర్గాప్రసాద్ సురేష్ మధ్య గట్టి పోటీ నెలకొంది. 13వ తేదీ ఉదయం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటలకు వరకు ఎన్నికల నిర్వహిస్తారు. ఆ తర్వాత ఓట్ల లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



– ఆసుపత్రి సందర్శించిన ఐటీడీఏ పివో

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు, సిబ్బందికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సూచించారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి సింహాచలం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలని సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. డివిజన్ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి మారుమూల గిరిజన గ్రామాలు నుంచి వచ్చిన రోగులకు వెంటనే రక్త నమోనాలు స్వీకరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎంతమంది రోగులు ఉన్నది, ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది ఆయన ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఐటీడీఏ పివో అదేశించారు. అదేవిధంగా ఆసుపత్రికి ఏ మందులు రిక్వైర్మెంట్ కావాలో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

ముఖ్యంగా ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రంపచోడవరం మండలం పెదగెద్దాడ గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ నూతన భవన పనులు పరిశీలించారు. ఈ భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన అదేశించారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



**కాకినాడ,మేజర్ న్యూస్** : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, గణాంక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని, మానవ వనరుల వినియోగం సరైన రీతిలో ఉన్నప్పుడు దేశం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. పెరిగిన జనాభాను, జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువతను దేశ అభివృద్ధి వనరులుగా మలచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలలో జె మహేశ్వరి, కె చంద్రిక మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. విజేతలకు డాక్టర్ నాయుడు ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి సత్యనారాయణ, డి అశ్విని, మణిరత్నం మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన బూరుగుపల్లి



**పెరవలి, మేజర్ న్యూస్** : అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరరావు కుమారుడు మీసాల సాయి మణికంఠ ఇటీవలే బైక్ యాక్సిడెంట్ కు గురై రాజమండ్రి సాయి హాస్పిటల్ నందు చికిత్స పొందారు. అన్నవరప్పాడు గ్రామానికి చెందిన కూటమి పార్టీల నాయకులు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు మాజీ ఎమ్మెల్యే నిడదవోలు తెదేపా ఇంచార్జ్ ఆయిన బూరుగుపల్లి శేషారావు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన రూ 2,35,435 ల చెక్కును జూలై 11వ తేదీ శుక్రవారం వేలివెన్ను గ్రామంలో తన కార్యాలయంలో ఆ చెక్కును మీసాల సాయి మణికంఠకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మండల,గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి కుంకుమ పూజలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢ మాస జాతర మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విజయవాడ ట్రాఫిక్-1 డిఎస్‌పి రామచంద్రరావు దంపతులు శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి వేదపండితులు స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వ స్టాల్ ప్రారంభం






**- మీడియేషన్ ఫర్ ద నేషన్ ర్యాలీ**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : స్టేట్ లెగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాలు మేరకు జూలై 10 నుండి 16 వరకు జిల్లా న్యాయ సేవాధిక సంస్థ ఉత్తర్వులు ప్రకారం రంపచోడవరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో 'మీడియేషన్ ఫర్ ద నేషన్' వన్ వీక్ అవేర్నెస్ క్యాంపెయిన్ ను విజయవంతంగా నిర్వహించాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం మురళీ గంగాధర రావు స్పష్టం చేశారు. రంపచోడవరం కోర్టులో మధ్యవర్తిత్వ స్టాల్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంపచోడవరం కోర్టు నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఒక కిలోమీటరు నడక, మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలు త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్యానల్ అడ్వకేట్స్ కు మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లకు తెలియజేసారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి జాతీయ న్యాయ సేవా లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కక్షదారులకు సమయం ఆదా, తక్కువ ఖర్చుతో కూడింది గోప్యత అనుకూలమైనదని ఇరువర్గాల మధ్య అవాంతరాలు తొలగించుకోవచ్చు అవగాహన కల్పించారు. అదేవిధంగా వాట్సఅప్ స్టేటస్, డిపి లలో మధ్యవర్తిత్వానికి సంబంధించిన చక్కటి నినాదాలు పంచుకోవాలని న్యాయవాదులను జడ్జి కోరారు. అంతేకాక మధ్యవర్తి కార్యక్రమం ఉపయోగాలు తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్.భగవాన్, అడ్వకేట్ లు ఎం.వి.ఆర్.ప్రకాష్, వై. శ్రీనివాస్, ఏ.వి.సత్యనారాయణ, గౌరీ శంకర్, జిలానీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు యలగాడ నాగేశ్వరరావు, తెల్లం శేఖర్, కారం రామన్న దొర, టి.వీరబాబు, కోర్టు సిబ్బంది, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల బస్సు డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

**–పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**




**పిఠాపురం, మేజర్ న్యూస్** : పాఠశాలల విద్యార్థులను తరలించే బస్సు డ్రైవర్లు నిబంధనలు పాటించాలని, బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వారి ఆదేశానుసారం కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ ఉత్తర్వుల మేరకు పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి పిఠాపురం పట్టణ పరిధిలో గల పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలకు సంబంధించిన బస్సులను, ఆటోలను మరియు ఇతర వాహనాలను, వాటి యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను వాటికి ఉండవలసిన డాక్యుమెంట్స్ అన్నిటిని కూడా తనిఖీ చేయడమైనదన్నారు. పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్ల యొక్క డ్రైవింగ్ లైసెన్సులు తనిఖీ చేసి డ్రైవర్లకు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకుండా మరియు తగిన జాగ్రత్తలతో వాహనాలు నడపాలని తెలియపరచడమైనదన్నారు.

# ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : కార్మికుల సంక్షేమమే ధ్యేయం గా ఎంప్లాయిస్ యూనియన్ పనిచేస్తుందని డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ వెల్లడించారు. యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక యూనియన్ కార్యాలయం ఆవరణలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన డిపో అధ్యక్షులు బి నాని బాబు, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్ కృష్ణ ఆధ్వర్యంలో 80 మంది కార్మికులతో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ మాట్లాడుతూ 1952 సంవత్సరంలో జులై 11న కార్మిక సంఘంగా 215 రిజిస్ట్రేషన్ తో సంఘం ఏర్పడిందన్నారు. యూనియన్ మొదటి అధ్యక్షులు సయ్యద్ ఖాసీమ్ అని, ఇప్పటివరకు 20 ఒక రోజులు పని చేస్తేనే కానీ వీక్లీ ఆఫ్ వచ్చేది కాదని ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం వల్ల వారానికి ఒక ఆఫ్ సాధించామని, యూనియన్ పోరాటం వల్ల ఎనిమిది గంటల పని దినాన్ని సాధించామన్నారు. ఆర్టీసీ కార్మికులకు మొట్టమొదటి వేతన సవరణ ఒప్పందాన్ని చేసిన ఘనత ఈ యు దేనిని, 1953 యూనియన్ ఆధ్వర్యంలో 16 రోజుల సమ్మె చేశామని ఇది యూనియన్ చరిత్రలోనే ఒక మైలు రాయి అన్నారు. ప్రభుత్వం మొండిగా వేతనాలు పెంచకపోయిన ప్రివిలేజ్, బస్సు పాసులు, క్యాజువల్ వర్కర్లను, రెగ్యులర్ చేయించడం, సమాన పనికి సమాన వేతనం, యాక్సిడెంట్లు జరిగినప్పుడు డ్రైవర్లు కోర్టులో వాదించుకోవడానికి ఆర్థిక సహాయము, డ్రైవర్లకు ఇతర రక్షణలు లభించిన అగ్రిమెంట్లు కూడా ఇదే సంవత్సరంలో మేనేజ్మెంట్ చేత అంగీకరింప చేయడం జరిగిందన్నారు. 1967 లోనే తొలి ఐక్య ఉద్యమాన్ని ఆర్టీసీలో నిర్వహించి ఐక్య ఉద్యమం సారధిగా పేరు గడించడం జరిగినది. 2001 లో సంస్థ మనుగడ కోసం 24 రోజులు సమ్మె చేశామని 2015లో 8 రోజులు సమ్మె చేసి 43 శాతం పే స్కేలు సాధించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ అన్నారు. 2013 2014 ఎన్ క్యాష్మెంట్ ఎనిమిది శాతం వడ్డీతో ఇప్పించిన ఘనత కూడా తమదేనని తెలిపారు. 2013 పే స్కేలు, ఏరియర్లు ను కూడా ఒక రూపాయి నష్టపోకుండా ఇప్పించామని, 2017 వేతన సవరణ అప్పటి గుర్తింపు సంఘం చేయలేకపోతే 2018లో గుర్తింపులోకి వచ్చిన ఎంప్లాయిస్ యూనియన్ 25 శాతం ఫిట్మెంట్ చేయడం జరిగిందని, ఆర్టీసీలో 14 సార్లు వేతన సవరణ జరిగితే 9సార్లు చేసిందని, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు కోసం 11వ పి ఆర్ సి లో 24 నెలలు పెండింగ్ ఏరియాలను గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి రావు, గంగ, జి ఎస్ నారాయణ, ఎల్ వి ఎస్ నారాయణ, విజయ, గ్యారేజీ చలం, ప్రసాదు, నల్ల శ్రీను, సిహెచ్ లోవరాజు,గంటా శ్రీను, బూరుగుపూడి రాజు, జక్కా శ్రీను, వీరవరం శ్రీను, ఎల్ వి ఎస్ నారాయణ, బి ఆర్ ఎల్ రావు తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

**– రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల నిందుతలపై కఠిన చర్యలు**

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్** : రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ నిందుతలను అరెస్టు చేసి కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, లైంగిక వేధింపుల సంఘటనలో నిందితులు లాబ్ అటెండెంట్, లాబ్ టెక్నీషియన్లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, మహిళల పట్ల లైంగిక వేధింపుల సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, లాబ్ అసిస్టెంట్గా కళ్యాణ చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని విద్యార్థులు ఫిర్యాదు చేసిన 24 గంటలలో అధికారులు స్పందించి విచారణ చేపట్టి, నిందితుడు కళ్యాణ చక్రవర్తితోపాటు మరో ముగ్గరిని సస్పెండ్ చేసి వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని కొండబాబు పేర్కొన్నారు.

# ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే అందమైన ప్రేమకథ జయం

**– సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు.. మీ జీ తెలుగులో!**




**రాజమండ్రి, మేజర్ న్యూస్** : తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో! జయం సీరియల్ కథ మాజీ బాక్సర్ రుద్రప్రతాప్ (శ్రీరామ్ వెంకట్), పేదింటి అమ్మాయి గంగావతి (వర్షిణి) జీవితాల చుట్టూ తిరుగుతుంది. రుద్ర తన సోదరుడి మరణం, చెరగని గాయాలతో కూడిన గతంతో సతమతమవుతుండగా, పేదరికం, తల్లి అనారోగ్యం, తండ్రి బాధ్యతారాహిత్యంతో గంగ జీవితం దినదిన గండంగా సాగుతుంది. వీరిద్దరూ ఎలా కలుస్తారు? వారి మధ్య ప్రేమ చిగురిస్తుందా? గతాన్ని అధిగమించి ముందుకు వెళ్లగలరా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జీ తెలుగులో సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు ప్రసారమయ్యే జయం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే.ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం ఒక ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారావాహికను తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాం," అన్నారు.జయం సీరియల్ జులై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి. దయచేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**– పరీక్షలు చేసిన, చేయించుకున్న చట్టపరమైన చర్యలు**

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్** : గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం లింగ నిర్ధారణ నిషేధత చట్టం–1994 అమలుపై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అధారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, రెవిన్యూ, పోలీస్, అధికారులు సమ న్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టా లన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్‌జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు..జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానిం గ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చర్యలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమేనని దేనిలోనూ తక్కువ కాదన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో భ్రూణ హత్యలు, గర్భస్రావానికి సిద్ధపడు తున్నారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకువచ్చి కట్టుదిట్టమైన చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. గర్భస్రావాలు జరిగిన సందర్భంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి విచారణ చేసి, రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి, జరిమానాలు శిక్షలు విధించాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవ డం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లి ష్మెంట్ యాక్టుపై సమీక్షిం చారు లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమన్నారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించు కున్న వారు శిక్షార్హులన్నారు జిల్లాలో భ్రూణ హత్యలు ఆపేద్దాం ఆడపిల్లలను రక్షించుకుందాం అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. క్రొత్తగా స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. మూడు కొత్త అల్ట్రా స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్‌లకు, రెండు కేంద్రాల రెన్యువల్‌కు మూడు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల ఆధునీకరణకు ఒక కేంద్రం మూసివేతకు కమిటీ సభ్యులు అనుమతితో జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. ఈ కార్యక్రమంలో డిఎం & హెచ్‌వో ఎం.దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్‌ఓ భరత లక్ష్మి అదనపు జిల్లా ఎస్పీ ప్రసాద్, డిఐఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి శాంత కుమారి, డిఐపిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ‘ఛలో విజయవాడ’కు వినతిపత్రం అందజేత






**కాకినాడ, మేజర్ న్యూస్** : ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెంట్ ఇంజనీర్‌కి మరియు ఎగ్జిక్యూటివ్‌లిఇంజనీర్ లకు ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మరియు ఈపీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ సాక శ్రీనివాస శేఖర్ చలో విజయవాడకు వినతిపత్రం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎఐటియుసి కార్యదర్శి తోకల ప్రసాద్, ఎఐటియుసి కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడి సత్తిబాబు, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ దుర్గాడ రాజు, కాకినాడ అధ్యక్షులు శంకర్రావు, కార్యదర్శిలు వెంకన్న బాబు, సూర్యనారాయణ, కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిశంకర్, మల్లేశ్వరరావు కలిసి ఇవ్వడం జరిగినది.

# మాధవ సేవకు నిలువెత్తు రూపం దటీజ్ “సానా’



– మాట ఇచ్చారు...పూర్తి చేశారు...

– ఎస్వీఆర్ విగ్రహానికి 50వేలతో

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆధునీకరణ...

– విగ్రహానికి మెరుగులు దిద్దిన ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్..

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : మాట ఇస్తే పూర్తి చేస్తారని దటీజ్ ఎంపీ “సానా” అని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ స్పష్టం చేశారు. ఈనెల జూలై మూడో తేదీన ఐదు బిల్డింగులు సెంటర్ ఎస్వీఆర్ జంక్షన్ వద్ద విశ్వ నట చక్రవర్తి 108వ జయంతిని పురస్కరించుకుని ఆయన కాంస్య విగ్రహానికి ఆంధ్ర కాపు సద్భావన సంఘం సతీష్ బాబుని ముఖ్యఅతిథిగా పిలవడంతో ఆ కార్యక్రమానికి విచ్చేసి ఎస్వీఆర్ విగ్రహానికి గజమాలు వేసి ఘన నివాళులర్పించి, రంగులు లేక పెచ్చులు ఊడిపోయి చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్న అక్కడ విగ్రహాన్ని చూసి సతీష్ బాబు చదివించి పోయారని, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆ విగ్రహానికి ప్రతి ఏటా ఆధునికరించడానికి గార్డెన్ మెయింటెనెన్స్ చేయడానికి మా ఫౌండేషన్‌కి అప్ప చెప్పడం జరిగింది అని, యుద్ధ ప్రాతిపదికన ఆ విగ్రహానికి మరమ్మతులు చేసి రంగులు వేసి వారం రోజుల్లో తయారు చేశామని ఫౌండేషన్ చైర్మన్ హరీష్ తెలిపారు. ఏదైనా రాజ్యసభ ఎంపీ సతీష్ బాబు ఒక మాట చెబితే వెంటనే అమలు చేస్తారని మాట ఇస్తే మరిచిపోరు అని ఎన్నో సేవా కార్యక్రమాలు, ట్రస్టు ద్వారా జిల్లా అంతటా రామమందిరాలు నిర్మించడం, విగ్రహాలు ఏర్పాటు చేయడం, నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించడం, ఉపాధి కల్పించడం, చదువులో ఉత్తీర్ణత సాధించిన వారికి స్కాలర్షిప్ ఇవ్వడం, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా చైర్మన్‌గా నేను బాధ్యతలు చేపట్టి ప్రజా సేవా కార్యక్రమాలు నిరంతరం అందిస్తున్నామని, ప్రశ్నించే గలమే కాదు మాధవ సేవకు నిలువెత్తు రూపం ‘సానా’ అని అన్నారు.

## గురు రుణం తీర్చుకోలేనిది- డా.ఫణి శర్మ



**కాకినాడ,మేజర్‌న్యూస్** : వ్యాస పౌర్ణమి మరియు గురి పౌర్ణమి సందర్భంగా స్థానిక రామారావుపేటలోనున్న వేద విజ్ఞాన ప్రతిష్టాన ప్రాంగణములో విద్యాపాదుక, త్రిపురానందనాథ, దైవజరత్న, డాక్టర్ చెరుకుపల్లి వెంకట లక్ష్మీ నరసింహశర్మ జ్ఞాపకార్థం వారి శిష్య బృందం మహా చండీ యాగం చేయడం జరిగింది. అలాగే వ్యాస పూజ మరియు గురుపూజ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ శర్మ, దక్షారామం శర్మ, నాగేశ్వరావు, రాజేష్, రాంబాబు సత్తిబాబు మొదలైనవారు పాల్గొన్నారు. వేద విజ్ఞాన ప్రతిష్టానం సభ్యులు అఖిల భారత జ్యోతిష సమాఖ్య రాజమండ్రి చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ పుసులూరి ఫణి శర్మ మాట్లాడుతూ గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ద్వారా గురువుల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటడమే కాక వారు చూపించిన మార్గంలో పయనిస్తూ సమాజానికి వేద శాస్త్ర ప్రతిపాదిత కర్మలను బోధించడమే తమ కర్తవ్యంగా భావిస్తున్నామని అన్నారు. గురు రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని, వారు చెప్పిన ఆశయాలను నిత్యజీవితంలో ఆచరించడమే వారికి ఇచ్చే గురు దక్షణగా ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ గురువుని గౌరవించడం ద్వారా సంస్కారం పెరుగుతుందన్నారు. తొలి గురువుగా తల్లిని, జ్ఞాన గురువును వారిని నిజ జీవితములో ఏరోజు మరిచిపోరాదని ఆయన కోరారు. గురు శిష్య బంధం శాస్త్రాలలో అనేక అంశాలు ప్రస్తావించబడిందని గుర్తు చేస్తూ గురువే సమాజ ప్రగతికి దిక్సూచి వంటివారని చెప్పారు. గురువులేని ప్రపంచం ఊహించడానికి సాధ్యం లేదని చెప్పారు. హైందవ సనాతన ధర్మంలో అనేకమంది గురువుల ద్వారా సమాజాన్ని ఉద్ధరించారన్న విషయం మనకు పెద్దల ద్వారా తెలుస్తుందని అన్నారు. చండీ హోమం నిరంతరం చేయాలన్నదే డాక్టర్ చెరుకుపల్లి ఆశయమని, వాటిని క్రమం తప్పకుండా ప్రతి పౌర్ణమి నాడు జరిపిస్తూ గురువుల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటుకుంటూ సమాజాభివృద్ధికి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ ఫణి శర్మ చెప్పారు.

## ప్రజాదర్బార్‌లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం

**-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు.పలువురు మహిళలు తమ సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, బద్ది సురేష్ యల్లపు దొరబాబు, బత్తుల వెంకన్న, షేక్ వల్లి, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పునరావాస ప్యాకేజీ తాజా అంచనాలతో ఒకేసారి చెల్లించాలి






**- పివిటిజీల ఆవాసాలపై దృష్టి పెట్టాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**

**చింతూరు, మేజర్ న్యూస్** : సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం మండలంలోని ఎర్రంపేట గ్రామంలో శుక్రవారం మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం పార్టీ జెండాను నాయకులు మేకల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడినారు. పివిటిజిల ఆవాసాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, పోలవరం నిర్వాసితులకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులకు నివాసాలు ఖాళీ చేయించే నాటికి కటాఫ్ డేట్ లేకుండా ఆర్ అండ్ ఆర్ మరియు ప్యాకేజీ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో పివిటిజి ల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని రహదారులు మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు ఏజెన్సీకి కేటాయించకుండా అభివృద్ధి నిరోధకలుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్లు డ్రైన్లు వీధిలైట్లు త్రాగునీరు వంటి సదుపాయాలు ఇంకా వాటి లేమి కనిపిస్తుందని. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు ఎందుకు కేటాయించటలేదు సమాధానం చెప్పాలన్నారు. ప్రతి సంవత్సరం గిరిజన అభివృద్ధికి కేటాయించే నిధులు ప్రభుత్వం ఆయా సమస్యగా ప్రాంతాల్లో వినియోగించి సమస్యలు పరిష్కరించాల్సి ఉందని అలా చేయకుండా సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. పోలవరం నిర్వాసితులకు సరైన పునరావాసం కల్పించే దాంట్లో సర్వే చేసే దాంట్లో తీవ్ర జాప్యం కనిపిస్తుందని జులై ఆగస్టు నెలలు వస్తున్నాయంటేనే ముంపు మండలాల్లో ప్రజలు వణికిపోతున్నారని వరదల ధాటికి నిర్వాసితులు కకావికలమైపోయి చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చీలిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఒక్కటే ముంపు మండలాల కాంటూరు మునిగే ప్రాంతమంతా ఒకే కాంటూరులోకి పరిగణలో తీసుకొని పరిహార పునరావాసం కల్పించే దాంట్లో వేగవంతం చేయాలని పునరావాస కాలనీలో ఇప్పటికే నిర్మించిన కాలనీలో త్రాగునీరు రోడ్లు డ్రైను వంటి సమస్యలు నెలకొన్నాయని అటువంటివి తక్షణమే పరిష్కారం చేయాలని పునరావాస కాలనీలో ప్రజలకు కావలసిన అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే వారిని తరలించాలన్నారు. స్ట్రక్చర్ వేల్యూ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుందని నాలుగు మండలాల్లో ఇష్టం ను సారంగా ఇంటి విలువను అంచనా వేసి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని న్యాయపరంగా ఖచ్చితమైన ఇంటి విలువలను తీసుకోవడంలో అధికారులు విఫలమైనారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలవరం అధికారులు ఈ ప్రాంతాన్ని త్యాగం చేసి పునరావాసాలకు తరలి వెళ్తున్న ముంపు ప్రజానీకంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి న్యాయమైన పునరావాసం పరిహారం కల్పించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి లోకనాథం, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాణిశ్రీ, మర్లపాటి నాగేశ్వరరావు, విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సేసం సురేష్, సర్పంచ్ కారం బుచ్చమ్మ మండల కార్యవర్గ సభ్యులు సత్తిబాబు ప్రతి పిఎన్ఎమ్ కళాకారులు ఐ.వి.సుబ్బారావు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతోనే కేసులు పరిష్కారం -న్యాయమూర్తి వంశీకృష్ణ



**అనపర్తి, మేజర్ న్యూస్** : మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి వంశీకృష్ణ అన్నారు. అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలను న్యాయమూర్తి వంశీకృష్ణ ప్రారంభించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ కక్షిదారులు కేసులు విషయంలో పట్టుదలలకు పోకుండా రాజీ చేయదగ్గ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అనపర్తి కోర్టుకు సంబంధించి ఇద్దరు శిక్షణ కలిగిన న్యాయవాదులను మధ్యవర్తిత్వం కోసం నియమించినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరిష్కరించు కావాలని అన్నారు. రాజీ ప్రయత్నాలకు, కేసుల పరిష్కారానికి మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవి షణ్ముఖ రెడ్డి, రమణమూర్తి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యర్థాలకు కేరాఫ్ అడ్రస్
# పెండ్యాల పంపింగ్ స్కీమ్ కాలువ



**పెరవలి, మేజర్ న్యూస్** : 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పెండ్యాల పంపింగ్ స్కీం లో కాలువలో కాలువ వెంబడి ఉన్న విజ్జేశ్వరం, రాయగూడెం, కలవచర్ల, జీడిగుంట, కోరుపల్లి, పందలపర్రు, పురుషోత్తపల్లి, డిమప్పవరం, పెండ్యాల, కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు చెందిన డ్రైనేజీ వ్యర్థాలతో కలుషితమై పెండ్యాల పంపింగ్ స్కీం కాలువ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని పెరవలి మండలం లైన్స్ క్లబ్ మెంబర్ ఉప్పలపాటి సత్తిరాజు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ప్రతి ఖరీఫ్ సీజన్ కు ముందు రైతులు ఈ ప్రధాన పంట కాలువను శుభ్రం చేసుకుని వారిని డ్రైనేజ్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల ఇప్పుడు ఆ కాలువను శుభ్రం చేయడానికి మనుషులు ఎవరూ రావడం లేదని ఆయన వాపోయారు. సుమారు 10 గ్రామాలకు చెందిన రైతాంగానికి సాగునీటికి దిక్కుగా ఉన్న ఈ కాలవ మనుగడ ప్రశ్నార్థకం అవుతే రైతాంగానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల మొన్న దాల్వా సీజన్లో ఉసులుమరు గ్రామానికి సంబంధించిన 600 ఎకరాల పంట నష్టం జరిగిందని అధికారుల అనాలోచిత నిర్ణయాలు నిర్లక్ష్య వైఖరితో రైతాంగానికి తీరని నష్టం చేకూరుస్తున్నారని దీనికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఈ డ్రైనేజ్ వ్యర్థాల వలన ఎకరాకు 50 బస్తాల పండవలసిన దాల్వాపంట ఎకరాకు ఐదు బస్తాలు పండిందని దీంతో ఆరుగాలం శ్రమించిన రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. డ్రైనేజ్ వ్యర్థాలు ఈ పంట కాలువలో కలవకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవాలని లేదంటే తాము ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి సీఎం దృష్టికి తీసుకువెళ్లి రైతాంగం మనుగడ ప్రశ్నార్థకం కాకుండా చూస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పనికి ఆహార పథకం వల్ల రైతులకు కార్మికులు కరువు అవుతున్నారని పులి మీద పుట్రలా డ్రైనేజ్ ఇబ్బందులు కూడా తలెత్తుతే తాము క్రాఫ్ హాలిడే ప్రకటించుకోవడం మినహా వేరే గత్యంతరం లేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి పెండ్యాల పంపింగ్ స్కీం కాలువను ఆధునికరించి డ్రైనేజ్ వ్యవస్థలు ఈ కాలువలోకి వదలకుండా చూసి రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులదే అని కావున అధికారులు అందరూ ఈ విషయంపై దృష్టి సారించి 6 వేల ఎకరాలు ఆయకట్టును కాపాడాలని తద్వారా ఈ భూమి సాగుపై ఉన్న వందలాది రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

## అమిత్ షా అభిప్రాయంపై అంబటి హర్షం



**కాకినాడ,మేజర్న్యూస్** : తన శేష జీవితంలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి వినియోగిస్తానని కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా ప్రకటించడంపై ప్రకృతి వ్యవసాయ ప్రచారకులు, ప్రకృతి వ్యవసాయకులు మరియు వాతావరణ నిపుణులు అంబటి శివప్రసాద్ (రాజమండ్రి), ఆగ్రో టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి (కాకినాడ) సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా చేకూరే లాభాలను అమిత్ షా వివరించడం అద్భుతంగా ఉందని, క్రిమి సంహారక మందుల వినియోగం ద్వారా వచ్చే ఉత్పత్తులు దానిని ద్వారా సంక్రమించే వివిధ రోగాలను విశ్లేషించిన తీరు అద్భుతం అని వారు అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ప్రయోజనాలను సహజ వ్యవసాయ విధాన సాధకులు తెలుగు రాష్ట్రాలలో ప్రకృతి వ్యవసాయ సృష్టికర్త విజయ్‌రామ్ కృషి ఫలితంగా నేడు వందల సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడం శుభ పరిణామం అని వారు అన్నారు. అమిత్ షా ప్రకటనతో దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి ప్రత్యేక గుర్తింపు మరియు ప్రాచుర్యం లభించే అవకాశం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎంతో మేలు జరగడమే కాక అనారోగ్య రహిత సమాజానికి శ్రీకారం చుట్టినవారం అవుతామని చెప్పారు. ప్రాథమిక దశలో కొంచెం కష్టం అయినప్పటికీ దీర్ఘకాలిక ప్రయోజనాల ద్వారా రానున్న సమాజానికి సురక్షితమైన భూమికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించినవారు అవుతామని వారు స్పష్టం చేశారు. గాలి, నీరు, వాయువు, భూమి కలుషితం కాకుండా కాపాడగలమని అందుకు కారణం ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. గో ఆధారిత వ్యవసాయం ద్వారా గోసంరక్షణతో పాటు వాటి ఉత్పత్తుల్లో కలిగే పోషకాలను భూమికి తద్వారా మానవ శరీరానికి అందించడానికి ప్రకృతి వ్యవసాయం గొప్ప సాధనగా వారు పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రకృతి వ్యవసాయానికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయంతో మరింతగా రైతులలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఎక్కువ అవకాశం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కూడా ఆంధ్ర అన్నపూర్ణ అనే నానుడికి మరింతగా గుర్తింపు తీసుకోవడానికి అవకాశం ఉందని వారు అన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదానం భవన నిర్మాణానికి శుక్రవారం రావులపాలెంకు చెందిన కంకటాల సూర్యనారాయణ, భారతి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## వెంకన్న సన్నిధిలో బుల్లితెర నటి వర్షా



**ఆత్రేయపురం,మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని శుక్రవారం బుల్లితెర నటి వర్షా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. స్వామి చిత్రపటాన్ని అందించారు.

# పాఠశాలపై కావాలని దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

**– ప్రభుత్వ పథకాలు చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులు**

**– గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం చాలా దారుణం**

**– ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొందరు వైకాపా నాయకులు దుర్బుద్ధితో చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నట్లు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు వడ్డించే భోజనంలో అన్నం సరిగా ఉడకకపోవడంతో ఆహారం తిన్న 6గురు విద్యార్థులకు అరగక కడుపునొప్పి రావడం జరిగిందని, వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు స్పందించి ప్రక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించగా అంతా ఆరోగ్యంగానే ఇంటికి వెళ్లడం జరిగిందని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తెలిపారు. కొందరు తమ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కావాలనే పాఠశాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇదే గ్రామం వైకాపాకు చెందిన ఆకుల నాగేంద్రరావు అనే వ్యక్తి కూతురు కూడా ఇదే పాఠశాలలో చదువుతుండగా, గురువారం జరిగిన పేరెంట్–టీచర్స్ ఆత్మీయ సమావేశానికి మంచి స్పందన రావడం, వేడుక గొప్పగా జరగటం చూసి ఓర్వలేక నాగేంద్రరావు అనవసరమైన జోక్యంతో 4 మండలాల వాట్సాప్ గ్రూపులలో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మెసేజ్ పెట్టాడని తెలిపారు. ఈ విషయంలో కనీసం ఉపాధ్యాయుల పాత్ర ఏమీ లేదని, పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషి అలివేలు నిర్లక్ష్యం ఇందుకు కారణమని తెలిసి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు గుండె సుధాకర్ హెచ్చరించి వెంటనే వంట మనిషిని సస్పెండ్ చేసి మరొక వంట మనిషిని నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. కానీ తల్లికి వందనం పథకం సక్సెస్ అయ్యి, పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ చూసి ఓర్వలేక తమ గ్రామంలోని వైకాపా వాళ్లు ఇటువంటి అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇక్కడ ప్రమాదం ఏమీ జరగలేదని, విద్యార్థులు దూరప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్‌లో జాయిన్ అయి మంచి చదువులు చదువుతుంటే ఓర్వలేని వైకాపా మూకలు ఈ విధంగా గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం చాలా దారుణమని, దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని, ఎవరైనా ఇందులో పాత్రధారులు ఉంటే విచారించి చర్యలు తీసుకోవటానికి వెనకాడే సమస్య లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అవకతవకలు జరిగిన తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఊరుకునే సమస్య లేదు. ఈ ప్రభుత్వంలో ఎవరైనా ఎటువంటి ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నం చేసిన అధికార యంత్రాంగానికి తెలియజేయాల్సి ఉంటుందని, గ్రామంలో అనవసరమైన రాద్ధాంతం చేయవద్దని తెలియజేస్తున్నట్టు ఆయన పత్రికాముఖంగా తెలిపారు. ఈ ప్రకటనలో సర్పంచ్ ఉలవల శివకనకరాజు, ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు గుండె సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పెద్దాపురం గ్రూప్ ఆధ్వర్యంలో మరిడమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చు భక్తులకు అన్నప్రసాదం

**– ముఖ్య అతిధిగా పాల్గొన్న డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అమ్మవారి దర్శనానికి వచ్చే ఏ ఒక్క భక్తుడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో పెద్దాపురం గ్రూప్ సభ్యులు శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని మాట్లాడుతూ మరిడమ్మ అమ్మవార్కి జిల్లాలోనే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆషాఢ మాస జాతర మహోత్సవాలు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉండడంతో లక్షలాది సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని, భక్తులకు పెద్దాపురం గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని, ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ, ఎస్సై వి.మౌనిక, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్, టిడిపి నాయకులు తూతిక రాజు, కూటమి నాయకులు, గ్రూప్ సభ్యులు హైదర్ ఆలీ, జయశ్రీ, సత్యప్రశాంత్, నవీన్ నాని, లక్ష్మీ, నాగలక్ష్మీ, జి.ఉమ శేఖర్, సత్యరాణి, సందీప్, వడ్డి సత్యనారాయణ, రాజేష్ కుమార్, ఆనంద్, పి.లక్ష్మీ, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల మొక్కలకు రక్షణగా బేయర్ ఫెలుజిత్







**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్, ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీ కరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ రైతులకు అవకాశం ఇస్తుందన్నారు. ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులుకు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

# సొసైటీ అధ్యక్షులు వీరే



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న సహకార సంఘాలకు అధ్యక్షులను నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షులుగా ముదునూరి రామభద్ర రాజు, లొల్ల సొసైటీ అధ్యక్షులుగా మేడిద సత్తిబాబు, రాజవరం సొసైటీ అధ్యక్షులుగా కోమలి నాగ సూర్యనారాయణ, పులిదిండి సొసైటీ అధ్యక్షులుగా కనుమూరి రామలింగరాజు, ర్యాలీ సొసైటీ అధ్యక్షులుగా మెర్ల నాగేశ్వరరావు, ఉచ్చిలి సొసైటీ అధ్యక్షులుగా తోటకూర సుబ్బరాజు, వద్దిపర్రు సొసైటీ అధ్యక్షులుగా ముళ్ళపూడి వెంకటకృష్ణ కిషోర్, వసంతవాడ సొసైటీ అధ్యక్షులుగా దండు సీతారామరాజు, వెలిచేరు సొసైటీ అధ్యక్షులుగా నాగిరెడ్డి సత్యనారాయణ ఎన్నికయ్యారు. వీరి నియామకం పట్ల కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కూసంపూడి రామకృష్ణం రాజు, కరుటూరి నరసింహారావు, ముల్లపూడి భాస్కరరావు, జుజవ రపు హరిబాబు, జల్లి కామేశ్వరరావు తదితరులు అభినందించారు.

# నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలి



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీచేసి కూటమి నేతల్లో నూతనోత్సవం నింపాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువనాయకులు బొక్కా ప్రసాద్ కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సుపరిపాలన పరంగా మంచి పేరును తెచ్చుకుంటుందని హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యకలాపాలకు మద్దతుగా వివిధ కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులను చాలా వరకు భర్తీ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేటికి నామినేటెడ్ పదవుల్లో జాప్యం జరుగుతు ఉండటంతో టీడీపీ క్యాడర్‌లో కొంత అసంతృప్తి ఏర్పడుతుందన్నారు. చాలామంది యువత, కార్యకర్తలు, భవిష్యత్ రాజకీయ ఆశావహులు నామినేటెడ్ పదవులు కోసం ఎదురుచూస్తున్నారు.అందువల్ల మిగిలిన నామినేటెడ్ పదవుల ప్రక్రియను పారదర్శకంగా,సామాజిక న్యాయం పాటించేలా త్వరగా పూర్తిచేయడం ద్వారా పార్టీకి అంకితభావంతో పనిచేసిన క్యాడర్‌కు నూతనోత్సాహం కలుగుతుందని,పార్టీకి మరింత బలం చేకూరుతుందని బొక్కా ప్రసాద్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# 1548 కేజీలు పిడిఎస్ బియ్యం పట్టివేత

**– తాసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న రెల్లంగిపాడు గ్రామంలో శుక్రవారం అక్రమంగా నిల్వ ఉంచిన1548 కేజీల పిడిఎస్ బియ్యం పట్టుకొని సీట్ చేసినట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి చెందిన ఒక ఇంటిలో నిల్వ ఉంచడంతో సంబంధించి వ్యక్తిపై కేసు నమోదు చేసామన్నారు. మండలంలో అనాథరైజ్డ్‌గా పిడిఎస్ బియ్యం రవాణా చేసిన, అధిక మొత్తంలో నిల్వ ఉంచిన బాధ్యులపై చట్టపరమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ హెచ్చరించారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలు మెరుగుపరచాలి

**- సంక్షేమ అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** సాంఘిక వెనుకబడిన తరగ తుల సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరును అన్ని విధాలుగా మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు, సంక్షేమ వసతి గృహ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో మరమ్మత్తులు, వసతులు కల్పన అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ల ద్వారా 72 మరుగుదొడ్లను నిర్మించడం జరు గుతుందన్నారు. రుతుపవనాల సీజన్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా త్రాగునీరు, పరిశుభ్రత అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. సంక్షేమ వసతి గృహాలలో బాలబాలికలు అనారోగ్యాలు పాలైతే అందుకు సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పరిశుభ్రత అనేది చాలా సెన్సి టివ్గా నిర్వహించాలని లేనిపక్షంలో వ్యాధులు ప్రబలే అవకాశం ప్రస్తుత సీజన్లో ఎక్కువగా ఉంటుందన్నారు. ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఖాళీలను నింపుతూ పూర్తి స్థాయిలో నిర్వహించే విధంగా ఐదు కిలోమీటర్లు పైబడి రోజు బస్సులో ప్రయా ణిస్తున్న బాల బాలికలను గుర్తించి ఆయా వసతి గృహాలలో చేర్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ ఇన్సూరెన్స్ ద్వారా జిల్లాలో వసతి గృహాలకు అనుబంధంగా మ్యాపింగ్ చేస్తూ 31 ఎం ప్యానల్ ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీవారిని సంప్రదించి అంబులెన్స్ లో సహా వైద్య సేవలను ఉచితంగా పొందాలని సూచించారు. ఇన్సూరెన్స్ విభాగం వారు రవాణా మేజర్ శస్త్ర చికిత్స, ఔషధాలు సరఫరా, మూడు రోజులు వసతి వంటివి కల్పిస్తారని సూచించారు. ఇటీవల అంబాజీపేట మండలానికి చెందిన ఒక విద్యార్థికి కిమ్స్ ఆస్పత్రిలో ఇన్సూరెన్స్ ద్వారా వైద్య సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. కాట్రేనికోన, అమలాపురం సంక్షేమ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు మరమ్మత్తులను ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా నిర్వహించుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులకు ఆయన సూచిం చారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా సంక్షేమ వసతి గృహాలలో మరమ్మత్తు వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ఏడు మాసాల క్రితం సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు ఇంజనీర్లను నియమించడం జరిగిందని, వారు ప్రతి నెల వసతి గృహానికి సందర్శించి తనిఖీ నివేదిక సమర్పిస్తారన్నారు. వారి దృష్టికి సమస్యలను తీసుకుని వస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నెల వసతి గృహ సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బాలబాలికల ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తారని ఆయన స్పష్టం చేశారు. బాల బాలికలు వృద్ధి రేటును పర్యవేక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి పి.జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, విద్య సంక్షేమ ఇంజనీరింగ్ విభాగ డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# గండేపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం గండేపల్లి గ్రామంలోని వెంకన్న బాబు గుడి వీధి, శెట్టిబలిజిపేట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శెట్టిబలిజిపేట కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన సమస్య డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే ఒకే ఇంట్లో ఎక్కువ మంది ఉంటున్నామని ఇళ్ల స్థలాలు, హౌసింగ్ లోన్లు ఇప్పించాలని విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యలన్నీ పరిష్కరించేందుకే ఈ పర్యటనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, కేతిన వెంకన్న చౌదరి, చాగంటి సత్యనారాయణమూర్తి, కంటిపూడి రామారావు, యి ప్పర్ల సురేష్, వెంపాటి రాజు, సుంకవిల్లి రమేష్, వెంపాటి సతీష్, చిటికెల కన్నబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, ఆళ్ల సత్తిబాబు, పైలా వెంకన్న, లంజపల్లి రామకృష్ణ, చాగంటి కృష్ణమోహన్, బొల్లిన వేణుగోపాల్ చౌదరి, కంటిపూడి సతీష్, ముంగర విష్ణు, ముంగర సూర్యరావు, పోతుల బుల్లి దొర తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**- ఫోన్ కాల్స్ ద్వారా భక్తుల సలహాలు పాటిస్తూ సమస్యల పరిష్కారం**

**- 'డయల్ యువర్ ఈవో'లో నల్లం సూర్య చక్రధర్ రావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయం లో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా సౌకర్యాలే లక్ష్యంగా సౌకర్యవంతమైన దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. భక్తుల సూచనలను సలహాలను తీసుకునేందుకు, వారి సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోన్ ద్వారా స్వామి వారి ఆలయంలో లభిస్తున్న సౌకర్యాల పట్ల పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మరికొందరు కొన్ని సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 30 నుండి 40 ఫోన్ కాల్స్ వచ్చాయి. హైదరాబాద్, తాడేపల్లిగూడెం నుంచి ఫోన్ చేసిన భక్తులు పార్కింగ్ ప్రదేశంలో ఎదురవుతున్న సమస్యలను ఈవో దృష్టికి తీసుకురాగా సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. శనివారం రోజు వచ్చే భక్తులకు అరిటాకులో భోజనం పెట్టాలని భక్తులు కోరారు. ఈ అంశంపై డిప్యూటీ కమిషనర్ సమాధానం ఇస్తూ ప్రతి శనివారం 20 వేల నుండి 25 వేల మందికి అన్నదాన సత్రం ద్వారా భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్లేట్లలో భోజనం అందించడం తాత్కాలికమే అని, వకుళా మాత అన్నదాన భవనం నిర్మాణం పూర్తి కాగానే భోజనం టేబుల్స్ ఏర్పాటు చేస్తామని, అందులో ఒకేసారి 3,500 మంది కూర్చొని భోజనం విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అప్పుడు భక్తులకు పూర్తిగా అరటిఆకులో అన్న ప్రసాదం పెట్టేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నా వారికి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ప్రతి భక్తుడు స్వామివారిని కనులారా దర్శించి, సంతృప్తి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఫ్లైఓవర్ ఏర్పాటు చేశామని ఈవో తెలిపారు. క్యూలైన్లో మంచినీటి సదుపాయం చిన్నపిల్లలకు బిస్కెట్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఆలయం లోపల అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డయల్ యువర్ ఈవో ద్వారా గాని లేదా నేరుగా గాని స్వామివారి భక్తులు తెలియజేసే సమస్యలకు, ఇబ్బందులకు పరిష్కారం చూపడంతోపాటుగా వారి యొక్క అమూల్యమైన సలహాలను తీసుకుంటామని చెప్పారు. ఆలయం లోపల సెక్యూరిటీ సిబ్బందిని పెంచడం గురించి భక్తులు అందించిన సలహాను పాటిస్తామన్నారు. ప్రతీ శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు.

## ఎన్నికల విధులలో బిఎల్ఓల పాత్ర కీలకం

**- ఏఈఆర్వో మరియు తహశీల్దార్ వెంకటలక్ష్మి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులలో బూత్స్థాయి అధికారులు (బిఎల్ఓలు) పాత్ర అత్యంత కీలకమని, పెద్దాపురం తహశీల్దార్ మరియు నియోజకవర్గ ఏఈఆర్వో సిహెచ్.వెంకటలక్ష్మి పేర్కొ న్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల కనుగు ణంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులకు 4 రోజుల పాటు నిర్వహించే (11, 15, 16, 17) శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.శ్రీరమణి సూచనల మేరకు తహశీ ల్దార్ వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్నవార్కి ఓటుహక్కు కల్పన, ఓటర్ల జాబితా రూపకల్పన, అభ్యంతరాల స్వీకరణ, వంటి అంశాలలో బూత్స్థాయి అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. వీటిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలన్నారు. ఫోటో ఓటరుగుర్తింపు కార్డులను నూరుశాతం పంపిణి చేయ లని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటి.టి.కాం తారా వు, ఎన్నికల సిబ్బంది, బిఎల్ఓలు, ట్రైనీలు, పాల్గొన్నారు.

## కౌశిక పూడికతీత పనులను పరిశీలించిన ఆర్డీవో

**- ప్రజలకు ఇబ్బంది లేకుండా, పారిశుద్ధ్య నిర్వహణ చేయాలి**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** గ్రామ పరిధిలోని కొత్తపేట నుండి పలివెల వెళ్లే మీడియం డ్రైన్ (కౌశిక డ్రైన్)పూడికతీత పనులను కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ పరిశీలించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ కాలనీ వంతెన వద్ద కౌశిక డ్రైన్ శుభ్రం చేసి గట్టుకు ఇరువైపులా ఉంచిన మురుగును,మట్టి దిబ్బలను తక్షణమే తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. డ్రైన్ పై ఉన్న ఆక్రమణలను గుర్తించి జాబితా తయారు చేయవలసినదిగా సంబంధిత అధికారులకు సూచించారు. కళానగర్, బి.యస్.యన్.ల్ ఆఫీసు మరియు గోగివారిపేట నందు చేసిన పూడికతీత పనులను పరిశీలించి కొన్ని చోట్ల ఉన్న మురుగు, గుర్రపుడెక్కలు, మట్టి దిబ్బలని వెంటనే తొలగించే విధముగా మండల స్థాయిలో అన్నీ శాఖలు సమన్వయముతో పనిచేయాలని కోరారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ వై.రాంబాబు, ఎంపిడివో పి.నరేష్ కుమార్, ఏ.ఇ (డ్రైన్స్) జె.యల్.నాగరాజు, ఆర్.ఐరవి శంకర్ రెవిన్యూ మరియు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- సిఐ విజయశంకర్**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఆటోడ్రైవర్లు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని పెద్దాపురం సిఐ విజయ్శంకర్ సూచిం చారు. శుక్రవారం కాకినాడజిల్లాఎస్పి జి.బింధు మాధవ్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు పెద్దాపురం పరిధిలో గల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం స్థానిక స్వర్ణదేవాలయం ఎదురుగా గల లేఅవుట్ ఖాళీ ప్రదేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ విజయ్శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఆటోలకు నెంబర్లు, డ్రైవర్ల వివరాలతో కూడాన చార్ట్లు పెట్టించియుండాలని, ఆయన తెలిపారు. పట్టణంలో 495 ఆటోలు ఉన్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ విజయ్శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో పలు ఆటో యూనియన్ల నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.